
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



రంగారెడ్డి
5
జిల్లా వార్తలు
సోమవారం 11 ఆగస్టు 2025







కొండ్రిగాని బోడు తండాలో తీజ్ ర్యాలీలో గిరిజనులు

వాహ్.. తీజ్



మొలకల బుట్టలతో యువతులు

కడ్తాల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అయిన తీజ్ వేడుకలను కడ్తాల మండలం కొండ్రిగాని బోడు తండాలో ఆదివారం అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ వేడుకల నేపథ్యంలో తండాలో సందడి నెలకొంది. వివిధ ప్రాంతాలలో ఉండే తండావాసులు, వారి బంధువులు వేలాదిగా తరలిరావడంతో తండా జన సంద్రమైంది. ఉదయం నుంచి రాత్రి వరకు వేడుకలు కొనసాగాయి. తీజ్ ఉత్సవంలో చిన్నాపెద్ద పాల్గొని సందడి చేశారు. వివిధ పార్టీల నాయకులు, సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు వేడుకలకు హాజరై గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ గుర్కా జైపాల్ యాదవ్, సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ్మా, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,

మిగతా 8వ పేజీలో...

బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదాం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఐక్యంగా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాలను కలుపుకుపోవాలని ఆయన సూచించారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, లేదంటే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపినా కేంద్రం అడ్డుకుంటుందని ఆరోపించారు. ఈ కారణంగానే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతుందన్నారు. దీంతో కేంద్రం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధులు రావడంలేదని తెలిపారు. బీసీల రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించాలని బీజేపీ చేస్తున్న డిమాండ్ సరైనది కాదన్నారు. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తూ తెలంగాణలో అడ్డుకోవడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, నాయకులు అరుణ్‌కుమార్, సామేల్, భాస్కర్, రామచందర్, నర్సింహ, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు..



కనుమరుగు!

ఒక్క మాత్రతో సంపూర్ణ ఆరోగ్యం



- నేటి నుంచి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం
- 1-19 ఏళ్ల లోపు వారికి అల్బెండజోల్ మాత్రల పంపిణీ
- ఏర్పాట్లు పూర్తి చేసిన వైద్యారోగ్య శాఖ అధికారులు
- జిల్లాలో 8,60,696 మంది చిన్నారులు, విద్యార్థుల గుర్తింపు





కడుపులో నులి పురుగులతో పిల్లలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతుంటారు. ఈ పురుగులు పిల్లల పొట్టలో చేరి మెలిపెడుతూ వారి ఎదుగుదలను శాసిస్తుంటాయి. రక్తహీనతతో పాటు పోషక లోపాన్ని కలిగిస్తాయి. శారీరక, మానసిక ఎదుగుదలపై నులిపురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వీటి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా రెండు సార్లు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఫిబ్రవరి, ఆగస్టు రెండో వారంలో అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తారు. ఇందులో భాగంగా నేటి నుంచి (సోమవారం) జిల్లాలో మాత్రల పంపిణీకి వైద్యారోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది.

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : నులిపురుగుల సంక్రమణను నిరోధించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ చర్యలు చేపడుతోంది. జిల్లాలో 1-19 ఏళ్లలోపు ఉన్న 8,60,696 మందికి అల్బెండజోల్ మాత్రలు వేయించాలని లక్ష్యంగా నిర్దేశించింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లాలోని 42 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో 406మంది ఏఎన్ఎం, 1,368మంది ఆశాలకు, సూపర్‌వైజర్లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ మాత్రలను ఆయా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలకు సరఫరా చేశారు. నేటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో మాత్రలు వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 18వరకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నారు.

అపరిశుభ్రతే కారణం..

వాస్తవానికి మనిషి పేగుల నుంచి పోషకాలను గ్రహించి వృద్ధి చెందే పరాన్న జీవులే నులిపురుగులు. ముఖ్యంగా పిల్లల్లో

మిగతా 8వ పేజీలో...

ఏర్పాట్లు పూర్తిచేశాం



అల్బెండజోల్ మాత్రల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశాం. జిల్లాలో 1-19 ఏళ్లలోపు 8,60,696 పిల్లలకు మాత్రలు వేయాలని లక్ష్యంగా నిర్దేశించాం. అవసరానికి మించి అదనంగా మరో లక్ష మాత్రలను అందుబాటులో ఉంచాం. అన్ని ఆసుపత్రులకు మాత్రలను చేరవేశాం. విద్యార్థులు తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలి. మాత్రలు ఎలా వేసుకోవాలనే దానిపై ఏఎన్ఎంలు, ఆశలకు శిక్షణ ఇచ్చాం. చిన్న వయసులో నులిపురుగుల బారినపడకుండా మాత్రలు వేసుకోవాలి. తద్వారా వ్యాధి నిరోధకత పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు.

వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి



సబ్‌స్టేషన్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

నేడు మొయినాబాద్‌కు డిప్యూటీ సీఎం రాక

మొయినాబాద్ రూరల్, ఆగస్టు10(ఆంధ్యజ్యోతి) : చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మూర్తుజగూడ గ్రామానికి సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క రానున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న విద్యుత్ 33కేవీ సబ్‌స్టేషన్‌కు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. సాయంత్రం 4.30గంటలకు అధికారులతో సమావేశమవుతారని తెలిపారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. శంకుస్థాపనకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట షాబాద్ దర్శన్, విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు.



కుంగ్‌ఫూలో మెడల్స్ సాధించిన విద్యార్థులు

ఆత్మస్థైర్యానికి కరాటే ఎంతో అవసరం

కొందుర్గు ఆగస్టు10 (ఆంధ్రజ్యోతి) :ఆత్మస్థైర్యానికి కరాటే ఎంతో అవసరమని మాస్టర్ రమేష్ అన్నారు. జనగాం జిల్లాలో న్యూస్టార్ చైనీస్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్‌లో కొందుర్గు న్యూమాంక్స్ కుంగ్‌ఫూ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఆదివారం వారికి మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు కరాటే నేర్చుకోవాలని, దీనివల్ల దేహదారుఢ్యం పెంపొందుతుండం తోపాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, సలీం పాషా కుమార్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పామెన వాగు



జోరు వాన

పొంగి పొర్లిన వాగులు, వంకలు

- ఉప్పొంగిన ఈసీ, మూసీ వాగులు.. అలుగెత్తిన శివసాగర్
- నీట మునిగిన వరి, బొప్పాయి పంటలు.. ఆందోళనలో రైతులు
- కందవాడలో అత్యధికంగా 54.3మి.మీ వర్షపాతం

రంగారెడ్డి అర్బన్/వికారాబాద్/బషీరాబాద్/బొంరాస్‌పేట్, ఆగస్టు10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో జోరువానలు కురుస్తున్నాయి. ఆదివారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో ఈసీ మూసీ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని హిమాయత్‌సాగర్, గండిపేట జలాశయాల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. చేవెళ్ల మండలం దేవరంపల్లి, పామెన వాగు, శంకర్‌పల్లి మండలం పతేపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వికారాబాద్ జిల్లాలోని తాండూరు, ధారూరు, బొంరాస్‌పేట్, కోట్‌పల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. వికారాబాద్, పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్, దోమ, చౌడాపూర్, పూడూరు, నవాబ్‌పేట్ బంట్వారం మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. గంటకు పైగా కుండపోతగా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివారెడ్డిపేట చెరువు అలుగెత్తి ప్రవహించింది. ఇప్పటికే అలుగెత్తిన సర్పన్‌పల్లి ప్రాజెక్ట్ నుంచి వరద నీరు ఉధృతంగా

మిగతా 7వ పేజీలో...

ఫార్మా భూముల్లో హెలీకాప్టర్ చక్కర్లు

ఆందోళన చెందిన రైతులు



యాచారం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంతో పాటు కుర్మిద్ద తండాలో ఫార్మాసిటీ కోసం సేకరించిన భూముల్లో ఆదివారం సాయంత్రం హెలీకాప్టర్ చక్కర్లు కొట్టింది. దీనిని చూసిన స్థానిక రైతులు ఆందోళనకు గురయ్యారు. ఆకాశానికి చాలా ఎత్తులో హైదరాబాద్ వైపు నుంచి వచ్చిన హెలీకాప్టర్ ఐదారు చక్కర్లు కొట్టడంతో యువకులు వీడియో తీశారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూముల చుట్టూ తిరగడం చూస్తే ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తారా, లేదా ఇంకా భూములు ఏమైనా సేకరిస్తారా అని గ్రామస్తులు చర్చించుకున్నారు.

జన్వాడకు నేడు మంచు లక్ష్మి

శంకర్‌పల్లి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): సినీనటి మంచులక్ష్మి సోమవారం జన్వాడ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు వస్తున్నట్లు ఎంఈవో అక్బర్ ఆదివారం తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి ఆమె విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తారని, అదే విధంగా విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు.

ఏ నిమిషానికి ఏమి జరుగునో..?

శిథిలావస్థలో తహసీల్దార్ కార్యాలయం

- పెచ్చులూడుతున్న భవనం పైకప్పు
- బిక్కుబిక్కుమంటూ విధుల్లో ఉద్యోగులు
- నూతన భవనం నిర్మించాలని వేడుకోలు



ఇటీవల విద్యుత్ సరఫరా గదిలో కూలిన స్లాబ్

షాద్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండల తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని 47 ఏళ్ల క్రితం నిర్మించారు. ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన వర్షాలకు విద్యుత్తు, కంప్యూటర్‌లకు సంబంధించిన గదిలో స్లాబ్ కూలింది. చిన్న వర్షాలకే ఇలా అయితే భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏమిటని అందులో పనిచేసే ఉద్యోగులు, వివిధ పనుల

మిగతా 8వ పేజీలో...




ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం

మరీ దారుణం..

రాష్ట్ర ప్రభుత్వానికి రోజుకు లక్షల రూపాయల ఆదాయం సమకూర్చి పెడుతున్నా తహసీల్దార్ కార్యాలయం గురించి ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. 47 ఏళ్ల క్రితం నిర్మించిన భవనానికి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఇటీవల కురుస్తున్న ఓ మోస్తరు కురుస్తున్న వర్షాలకే కార్యాలయంలోని విద్యుత్తు, కంప్యూటర్‌లకు సంబంధించిన గదిలో స్లాబ్ కూలింది. ఆ రోజు ఆదివారం కావడంతో సిబ్బంది ఎవరూ లేరు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా పాలకులు స్పందించి నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు.

స్లాబ్ సీకులు తేలాయి



తహసీల్దార్ కార్యాలయం లోపలికి వెళ్లాలంటేనే భయమేస్తుంది. కార్యాలయంలోని స్లాబ్ పూర్తిగా పెచ్చులూడి సీకులు బయటకు కనిపిస్తున్నాయి. ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తున్నా నూతన భవన నిర్మాణానికి చొరవ తీసుకోకపోవడం దారుణం. తహసీల్దార్ కార్యాలయమే ఇంత అధ్వాన్నంగా ఉంటే మిగతా వాటి పరిస్థితి ఏమిటో అర్థమవుతుంది. ఇప్పటికైనా తహసీల్దార్ కార్యాలయానికి మరమ్మతులు చేయించి ఎలాంటి ప్రమాదం జరుగకుండా చూడాలి.

నరేందర్, షాద్‌నగర్

వేంకటేశ్వరాలయానికి విరాళాల వెల్లువ

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పెద్దజానమ్మపేట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే మహాకుంభప్రోక్షణ, పవిత్రోత్సవాలకు భక్తులు భారీగా విరాళాలు ఇస్తున్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సమక్షంలో వార్డు మాజీ సభ్యుడు గోపాలకృష్ణ 51వేలు, కాంగ్రెస్ నాయకుడు నలమోని భిక్షపతి 21వేలు, రిటైర్డు టీచర్ పులిపాటి విశ్వనాథం రూ.21,999 విరాళం ఇచ్చారు. ఈ నెల 15నుంచి 20వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానపూజారి శ్రీనివాసాచార్యులు, ఆలయ అభివృద్ధి పర్యవేక్షలు పరిగి వెంకటసాయిశ్వర్‌రెడ్డి, ఒగ్గు కిషోర్, కానుగు రాంభూపాల్, గంధం ఆనంద్ పాల్గొన్నారు.


విరాళాలు ఇస్తున్న భక్తులు



మాట్లాడుతున్న విక్రమ్ రెడ్డి

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ఆమనగల్లు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. గ్యారంటీల పేరుతో ఓట్లు వేయించుకొని కాంగ్రెస్ ప్రజలను మోసగించిందన్నారు. సోమవారం నిర్వహించే మహాధర్నా కు సంబంధించి ఆదివారం ఆమనగల్లులో బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీను, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కాల లక్ష్మణ్‌లతో కలిసి విలేకరులతో విక్రమ్‌రెడ్డి మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలు కోసం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో పార్లమెంట్ బీజేపీ కో-కన్వీనర్ రవిరాథోడ్, నాయకులు శ్రీనువాస్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

యాచారం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి):యువకులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ తీసుకొని జీవితాలను, ఆరోగ్యాన్ని నాశనం యేసుకోవద్దని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీరాజు అన్నారు. ఆదివారం యాచారం, తాటిపర్తి, చిన్నతూండ్ల, నందివనపర్తి గ్రామాల్లో పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. యాచారంలో బైక్ నడుపుతున్న ఓ మైనర్ బాలుడిని ఆపి 18ఏళ్లు నిండాకుండా వాహనాలు నడపడం నేరం అని కౌన్సిలింగ్ ఇచ్చారు. నందివనపర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తాటిపర్తిలో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చిన్నతూండ్లలో బోనాల ఉత్సవాలను పర్యవేక్షించారు. ఆయన వెంట సీఐ ఎ.నందీశ్వర్ రెడ్డి, గ్రీన్ ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ, ఎస్సై మధు ఉన్నారు.



మహిళతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటున్న ఏసీపీ కేపీవీ రాజు



కుర్మిద్దలో ప్రజలకు వివరిస్తున్న బీజేపీ నాయకులు

పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

యాచారం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని మండలం బీజేపీ అధ్యక్షుడు విజయ్ నాయక్ అన్నారు. ఆదివారం కుర్మిద్ద, తాటిపర్తి గ్రామాల్లో మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధుతో అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులను దక్కించుకునేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకుడు తాండ్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో జేఏసీ నాయకులు

280వ రోజుకు మండల సాధన రిలేదీక్ష

తలకొండపల్లి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్ర సాధనకు అవసరమైతే ఆమరణ నిరహార దీక్షలు చేస్తామని గట్టిప్పలపల్లి జేఏసీ నాయకులు ప్రకటించారు. గట్టిప్పలపల్లిని మండలం చేసే వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. మండలంలోని గట్టిప్పలపల్లిని మండలంగా చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 280వ రోజుకు చేరాయి. జేఏసీ, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మెదక్‌పల్లి, వెంకట్రావ్‌పేట, బొమ్మరాశిపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. 11 పంచాయతీలను కలిపి గట్టిప్పలపల్లిని మండలం చేయాలని మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ శరత్ చంద్ర, ఆంజనేయులుగౌడ్, కార్యదర్శి అనిల్ కోరారు.

కార్యకర్తలను కాంగ్రెస్ కాపాడుకుంటుంది

కడ్తాల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, వారికి ఏ ఆపదొచ్చినా ఆదుకుంటుందని టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మనిషి జీవితకాలంలో చేసిన మంచి పనులు మరణానంతరం కూడా కీర్తింపబడతాయని పేర్కొన్నారు. రావిచెడ్‌లో ఇటీవల మృతిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణయ్యగౌడ్ సంతాప కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా, శ్రీనివాస్‌గౌడ్ హాజరై చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, జనార్ధన్‌గౌడ్, రాంచంద్రయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, హీరాసింగ్, శివ, మల్లేశ్, రవి, శ్రీకాంత్, వినోద్, తులసీరామ్ పాల్గొన్నారు.

జోరు వాన

(ఐదో పేజీ తరువాయి)

ప్రవహిస్తోంది. సిద్దులూరు, ఎర్రవల్లి, అత్తెల్లి, కొంపల్లి గ్రామాల్లో భారీ వర్షం కురవడంతో వాగులు పొంగి ప్రవహించాయి. ఎర్రవల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుపై నుంచి వరద ప్రవహించడంతో రాకపోకలు నిలిచి పోయాయి. పొంగి ప్రవహించిన బూర్గుపల్లి వాగులో వరద ఉధృతికి ఆటో నీటిలోనే ఆగి పోయింది. ఆటో కొట్టుకుపోకుండా తాళ్లతో కట్టి బయటకు తీశారు. చిట్టంపల్లి, ద్యాచారం, వాగులు భారీగా ప్రవహించాయి. అత్తెల్లి వాగు మూసీ వైపు ఉధృతంగా ప్రవహించడంతో పరీవాహక ప్రాంతాల్లో వేసిన వరి, బొప్పాయి పంటలు పూర్తిగా నీట మునిగాయి. నీట మునిగి నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

బురదమయంగా రైతు బజార్

వికారాబాద్ జిల్లా కేంద్రం లోని రైతు బజార్ బురదమయంగా మారింది. రైతు బజార్ లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షం కురిసిన ప్రతీసారి రైతు బజార్ వరద నీటితో నిండి బురదమయంగా మారుతోంది. రైతులు వర్షం నీటిలో, బురదలోనే కూరగాయలు విక్రయిస్తున్నారు. తాము వర్షానికి తడుస్తున్నా.. బురదలోనే కూరగాయలు విక్రయిస్తున్నా తమ కష్టాలు ఎవరికీ పట్టడం లేదని రైతులు వాపోతున్నారు.

వర్షపాతం వివరాలు

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడలో అత్యధికంగా 54.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. షాబాద్ మండలం చందనవెల్లిలో 48.0మి.మీ, కొత్తూరులో 31.5మి.మీ, షాబాద్ మండలం తాళ్లపల్లిలో 26.5మి.మీ, ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్దలో 25.3మి.మీ, ఫరూక్‌నగర్ మండలం షాద్‌నగర్‌లో 18.3మి.మీ, మాడ్గులలో 15.8మి.మీ, మహేశ్వరం మండలం అమీర్‌పేటలో 12.5మి.మీ వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేటలో 34.0మి.మీ, ధారూరులో 23.5మి.మీ, కొత్తరపల్లిలో 23.0మి.మీ, తాండూరులో 19.3మి.మీ, పూడూరు మండలం పెద్దఉమ్మెంతాల్ వద్ద 15.5మి.మీ నమోదైంది. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మున్సిపల్ ఆఫీసు వద్ద 30.5మి.మీ, ఉప్పల్ మండలం జీహెచ్ఎంసీ జోనల్ ఆఫీసు వద్ద 26.3మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది.



పర్వత్‌పల్లిలో వర్షానికి కూలిన ఇంటి వద్ద బాధితుడు

నవాంద్గీ పెద్ద చెరువుకు గండి

బషీరాబాద్ మండలం లోని నవాంద్గీ పెద్ద చెరువు కట్టకు గండిపడింది. నీరంతా వృథాగా ప్రవహిస్తుండడంతో కట్ట తెగిపోయే ప్రమాదం పొంచి ఉందని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పెద్ద చెరువుకు రెండు తూములు ఉండగా, ఒక తూము వద్ద కట్టకు ఇప్పటికే గండి పడి ప్రమాదకరంగా మారింది. ఈ విషయం మూడు నెలల కింద సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు. చెరువులోకి భారీగా నీరొస్తుందని పూర్తి స్థాయిలో నిండితే కట్ట తెగిపోవడం ఖాయమని రైతులు ఆందోళన చెందుతున్నారు.





వర్షంలో తలదాచుకున్న కూరగాయల వ్యాపారి

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదివా

» ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తాను వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశానని ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం తాండూరు ప్రాంతంలో పర్యటించి పలు శుభకార్యల్లో పాల్గొన్నారు. అనంతరం తాండూరు పట్టణంలో మాజీ కౌన్సిలర్ గడ్డం పరిమళ రవీందర్ నివాసంలో రాఖీ కట్టించుకున్నారు. పరిమళ కూతుర్లు శైలజా, అంకిత, శృతిలతో ఆయన ముచ్చటిస్తూ ఎక్కడ చదువుకుంటున్నారని, ఏం చేస్తున్నారని అడగగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నామని చెప్పారు. దీంతో కళాశాల చాలా బాగుంటుందని తానూ అక్కడే చదివానని చెప్పారు. బాగా చదివి ఉన్నతులవ్వాలని సూచించారు. తనకు రాజకీయ జీవితాన్ని అందించిన తాండూరును మరువనని తెలిపారు. మంత్రిగా కొనసాగిన సమయంలో ఈప్రాంతంలో శాశ్వత పనులు చేపట్టినట్లు ఆయన గుర్తుచేశారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగి ఉదయ్ శంకర్ కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, కరుణం పురుశోత్తంరావు, మాజీ కౌన్సిలర్ పరిమళ, నాయకులు గడ్డం రవీందర్, భగవాన్, తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న పరిమళ రవీందర్

సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

» సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి

కడ్తాల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాలవేడుక ప్రతీక అని కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పండుగలను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. కడ్తాల మండలంలో ఆదివారం ఎమ్మెల్యే నారాయణరెడ్డితో వంశీచంద్‌రెడ్డి పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగే కాటమయ్య, పెద్దమ్మ, బీరప్ప, ఈదమ్మ, మడేలుస్వామి, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి వంశీచంద్‌రెడ్డి, నారాయణరెడ్డిలకు అందజేశారు. వేడుకలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు సత్యంయాదవ్ తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, క్యామ రాజేశ్, రాములు, మల్లేశ్ గౌడ్, కార్తీక్, బిక్షపతి, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్, బిక్యానాయక్, లక్పతినాయక్, హన్మానాయక్, చేగూరి వెంకటేశ్, చందోజీ, వేణుగోపాల్, జహంగీర్, జహంగీర్‌బాబా పాల్గొన్నారు.



వంశీచంద్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్, నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న కేఎస్ రత్నం

షాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరేద్దాం

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

షాబాద్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): షాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరేద్దామని మాజీ ఎమ్మెల్యే, చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎస్ రత్నం అన్నారు. స్థానిక ముదిరాజ్ భవన్‌లో షాబాద్ గ్రామపంచాయతీలోని ఏడు పోలింగ్ బూత్‌ల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయంలో బూత్ కమిటీల పాత్ర కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేస్తూ కేంద్ర పథకాలను అర్హులైనవారికి అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ఎన్నికల ఇన్‌చార్జి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పీసరి సతీష్‌రెడ్డి, స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధానకార్యదర్శులు హరీష్, రాజీవ్‌రెడ్డి, కోశాధికారి నారాయణ పాల్గొన్నారు.

ఫీల్డ్‌లోకి సర్వేయర్లు



» మండలానికి 10 మంది కేటాయింపు
» భూ భారతిలో పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్
» దరఖాస్తుల పరిష్కారానికి తొలి అడుగు

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): భూములు, గెట్టు పంచాయతీలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. భూమి కొలతలు సక్రమంగా ఉంటేనే భవిష్యత్‌లో రిజిస్ట్రేషన్ చేసేవిధంగా భూభారతి పోర్టల్‌ను ప్రభుత్వం రూపొందించింది. భవిష్యత్తులో జరిగే రిజిస్ట్రేషన్లు అన్నీ కర్ణాటక తరహాలో సర్వేమ్యాప్ ఆధారంగా జరుగుతాయి. ప్రధానంగా సర్వే ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాలని తద్వారా అక్రమాలకు చెక్ పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు సర్వేయర్ల పోస్టులను శిక్షణ ద్వారా భర్తీ చేశారు. గతంలో పకడ్బందీగా రెవెన్యూ రికార్డు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేయాలంటే సర్వేయర్ల సమస్య ఉండేది. ప్రస్తుతం ఈ సమస్య తీరనుంది. ప్రతీ రెండు, మూడు గ్రామాలకు ఒక సర్వే అధికారిని నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సర్వేఆఫ్ ల్యాండ్‌లో సర్వేయర్లను భర్తీ చేసేందుకు లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ట్రైనింగ్ ఇచ్చింది. ట్రైనింగ్ పొందిన సర్వేయర్లు అంతా త్వరలో విధులోకి రానున్నారు. దీంతో భూకబ్జాలను నివారించే అవకాశమూ ఉంది.

మండలానికి 10 మంది సర్వేయర్లు

జిల్లాలో ప్రస్తుతం 200మంది ట్రైయినీ సర్వేయర్లుగా శిక్షణ పూర్తిచేశారు. మండలానికి 10మంది ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు, మూడు గ్రామాలకు ఒకరు ఉండేలా సర్వేయర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే బషీరాబాద్, యాలాల మండలాలకు సర్వేయర్లు వచ్చారు. తాండూరు పట్టణం, తాండూరు మండలానికి కలిపి త్వరలో సర్వేయర్లను నియమించనున్నారు. కోట్‌పల్లి, పెద్దేముల్ మండలాలకు కలిపి సర్వేయర్లను పూర్తి స్థాయిలో నియమించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

భూ భారతితో సర్వే మ్యాప్‌తోనే రిజిస్ట్రేషన్లు

భూభారతిలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలంటే కచ్చితంగా సర్వే మ్యాప్ ప్రామాణికం కానుంది. సర్వేయర్లు పూర్తిస్థాయిలో నియమించిన తర్వాతిది అమలయ్యే అవకాశముంది. భూములు కొనుగోలు చేసిన తర్వాత కొనుగోలుదారులు ఇబ్బందులకు గురికాకుండా ముందుగానే పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పేదలు ఆర్థికాభివృద్ధి చెంది ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో ఆదివారం ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిర్మాణంలోని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రతీ ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమన్నారు. నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. పదేళ్ల తర్వాత పేదలకు రేషన్‌కార్డులు ఇస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో ఎన్నడూలేనంత అభివృద్ధి సాధించామన్నారు. రూ.వెయ్యి కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, బి.సాయిరెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, ఓంప్రకాశ్‌రెడ్డి, జగన్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్త పంచాయతీలు.. కొత్త వారికి చాన్స్

» ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఆశావహులు

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 36 కొత్త పంచాయతీలు ఏర్పడ్డాయి. గ్రామ పంచాయతీలు పెరగడంతో గ్రామ స్థాయిలో సర్పంచ్, వార్డుసభ్యులుగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు కొత్తవారికి చాన్స్ లభించింది. దీంతో పదవులు పెరగనున్నాయి. అందులో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలైతే యువత, మహిళలకు మరిన్ని అవకాశాలు కలగనున్నాయి. తాండూరు నియోజకవర్గంలో తాండూరు మండలంలో గతంలో 25 గ్రామ పంచాయతీలుండగా కొత్తగా ఎనిమిది ఏర్పడడంతో పంచాయతీల సంఖ్య 33కి పెరిగింది. పెద్దేముల్ మండలంలో పాతవి 25ఉండగా కొత్తగా 12ఏర్పడడంతో 37 గ్రామ పంచాయతీలకు పెరిగింది. బషీరాబాద్ మండలంలో పాతవి 36ఉండగా మూడు కొత్తగా ఏర్పడడంతో 39గ్రామ పంచాయతీలయ్యాయి. మండలంలో పాత 24గ్రామ పంచాయతీలుండగా కొత్తగా 13 ఏర్పడడంతో 37గ్రామ పంచాయతీలయ్యాయి. నియోజకవర్గాలు పాతవి 110ఉండగా అదనంగా 36ఏర్పడటంతో గ్రామపంచాయతీల సంఖ్య 1468కి చేరింది. పార్టీల నాయకులు, కార్యకర్తలకు పదవుల పోటీ తప్పే అవకాశముంటుంది.

దుమ్మాలకు చెక్!

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): శాఖ ఏదైనా.. అందులో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది దుమ్మా కొట్టేందుకు వీల్లేదు. ప్రభుత్వం దుమ్మాలకు చెక్ పెట్టింది. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఆధార్ బేస్డ్ అటెండెన్స్‌ను ప్రతీ శాఖలో అమలు చేస్తోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రులు, పంచాయతీ కార్యాలయాల్లో ఈ నిబంధనను అమలు చేసింది. వైద్యులు సమయపాలన పాటించక పోవడంతో అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం, పంచాయతీ కార్యదర్శులు కూడా అందుబాటులో ఉండడం లేదనే ఉద్దేశంతో ఈ విధానాన్ని ఈనెల 1 నుంచి అమల్లోకి తెచ్చారు. వైద్యశాఖలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ఏరియా, జిల్లా ఆస్పత్రులు, సబ్‌సెంటర్లలో ఈ విధానం అమలుకు శ్రీకారం చుట్టారు. వైద్యశాఖ సాంకేతిక సమస్యల పేరిట యాప్‌ను చాలామంది డౌన్‌లోడ్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందులో లోకేషన్ షేర్ అవుతుంది. ఏ సమయానికి వచ్చారు, ఏ సమయానికి వెళ్తున్నారు, నెలలో ఎన్నిసార్లు గైర్హాజరు అయ్యారనే వివరాలు ఈ కొత్త విధానం ద్వారా నమోదవుతుంది. జీతాల చెల్లింపు సైతం ఈ అటెండెన్స్ ఆధారంగా చెల్లింపు చేస్తారు. ప్రస్తుతం జిల్లా అధికారుల వద్ద పూర్తిగా వివరాలన్నీ నిక్షిప్తం అవుతుండడంతో అక్రమాలకు చెక్ పడనుంది.

వైభవంగా బోనాలు

- గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పణ
- వేడుకల్లో పాల్గొన్న పలువురు నాయకులు


మల్లారెడ్డిగూడలో బోనాల ఊరేగింపులో మహిళలు

షాబాద్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లారెడ్డిగూడ, సంకేపల్లిగూడ, దేవునిగడ్డ గ్రామాల్లో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతల మధ్య బోనాలతో ఆలయానికివెళ్లి నైవేద్యం సమర్పించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సంకేపల్లిగూడలో మల్లన్న స్వామి కల్యాణంలో పాల్గొని పూజలు చేసి, అనంతరం బోనాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్‌చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, అశోక్, రాజేందర్‌రెడ్డి, రాహుల్‌గుప్తా, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, మహేష్, సూర్యగౌడ్, విఠల్, రఫిక్ పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం: పోచమ్మ అమ్మ వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి

చౌదరిగూడ: మహిళలు ఆదివారం శ్రావణ పూజలు చేశారు. జిల్లేడు చౌదరిగూడలో ఆర్య సమాజ్ ఆవరణలో శ్రావణమాస 46వ పూజలు ప్రారంభమయ్యాయి. ధ్వజారోహణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మచ్చ సుధాకర్‌రావు, కోనేరు నర్సింగ్‌రావు, కోనేరు శ్రీనివాస్‌రావు బాల బ్రహ్మచారి, చిన్నయ్య, బస్వరాజ్, శ్రీనివాస్, శివరాజ్, బుగ్గయ్య, అరవింద్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, మండలంలోని ఉప్పరిగూడ, కప్పాడు గ్రామాల్లో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. జరిగాయి. ఇబ్రహీంపట్నం టౌన్‌లోని పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పలు పార్టీల నాయకులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఉప్పరిగూడ బోనాల ఉత్సవాల్లో జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు: చెన్నంపల్లిలో పోచమ్మ బోనాలను జరుపుకున్నారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, నాయకులు చెన్నయ్య, కృష్ణ, బి.రమణ, తిరుపతి, కృష్ణ, శ్రీను, మల్లేశ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

చౌదరిగూడ: మండల పరిధి వనంపల్లిలో మల్లన్న బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు మల్లన్న స్వామికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవితగోపాల్‌రెడ్డి, గ్రామస్తులు మల్లయ్య, చంద్రయ్య, చంద్రబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు: కందుకూరు, నేదునూరు గ్రామాల్లో పోచమ్మ, మైసమ్మ బోనాలను జరుపుకున్నారు. మహిళలు బోనాలతో ఆలయాలకు వెళ్లి అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

కేశంపేట: బొదునంపల్లిలో బీరప్ప బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో పాండు, నీల, పిప్పల శేఖర్, వెంకటయ్య, అంజయ్య పాల్గొన్నారు.

యాచారం: చిన్నతూండ్ల, నందివనపర్తి గ్రామాల్లో ఆదివారం మహంకాళి, పోచమ్మ బోనాల పండుగ జరుపుకున్నారు. మహిళలు బోనాలను వాడవాడల్లో ఊరేగించి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. బోనాల సందర్భంగా ఆయా గ్రామాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


షాబాద్: సంకేపల్లిగూడలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదన్‌రెడ్డి, గ్రామస్తులు


ఆమనగల్లు: చెన్నంపల్లిలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న గ్రామస్తులు


కందుకూరు: నేదునూరులో పోచమ్మ బోనాలలో మహిళలు, భక్తులు


ఇబ్రహీంపట్నం బృందావన్ కాలనీలో బోనాల ఊరేగింపు


కేశంపేట: బోనాల ఊరేగింపులో భక్తులు


యాచారం మండలం చిన్న తూండ్లలో బోనాలతో ఆలయానికి తరలుతున్న మహిళలు


చౌదరిగూడ: వనంపల్లిలో బోనాల పండుగ

13 నుంచి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు


అభయాంజనేయ స్వామి ఆలయం

చేవెళ్ల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 13వ తేదీ నుంచి 18 వరకు తంగడ్‌పల్లిలో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు, అలాగే పోచమ్మ తల్లి, నాగ బంధ, నాభి శిల ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వాహకులు రాములుగౌడ్ ఆదివారం తెలిపారు. త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి ఆర్యకత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీసీ కెమెరాలతో శాంతిభద్రతల పరిరక్షణ


సమీర్ పటేల్‌ను సన్మానిస్తున్న సీఐ నరహరి

కేశంపేట, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాల ఏర్పాటుతో శాంతి భద్రతల పరిరక్షించుకోవచ్చని కేశంపేట సీఐ నరహరి అన్నారు. అల్వాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన సమీర్ పటేల్‌ను ఆదివారం పోలీస్ స్టేషన్‌లో సీఐ శాలువాతో సత్కరించారు. సీఐ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని సమీర్‌కు చెప్పి, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహరించాలని కోరానన్నారు. స్పందించిన ఆయన గ్రామంలో ఏర్పాటు చేయడానికి నాలుగు సీసీ కెమెరాలు ఇప్పించారని తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతల తోపాటు నేర పరిశోధన ఉపయోగపడే సీసీ కెమెరాలను ఇప్పించడం తనకు సంతోషంగా ఉందని సమీర్ అన్నారు.

శిబిరంలో వంద మంది రక్తదానం


రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న రామకృష్ణ తదితరులు

చేవెళ్ల, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని పర్యావరణ అవార్డీ, సామాజికవేత్త రామకృష్ణ, చేవెళ్ల ప్యాక్స్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్లలోని వీరయ్య గార్డెన్‌లో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 100మంది రక్తదానం చేశారని చెప్పారు. ఆరోగ్యంగా ఉన్న యువతి, యువకులు మూడు నెలలకోసారి రక్తదానం చేయొచ్చన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, వైద్యులు, సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

కందుకూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ఆకుల మైలారంలో ఆదివారం శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి వేద పండితులు రెవల్లె రాజుశర్మ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు మాజీ జడ్జి బి.సుదర్శన్‌రెడ్డి భూమిచేశారు. గ్రామస్తులంతా నీరు తెచ్చి పునాదిలో పోశారు. గోవుపూజ చేసి ఆవును ఆ ప్రదేశంలో తిప్పారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ డి.చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గొరిగె కళమ్మరాజు తదితరులున్నారు.


ఆలయ నిర్మాణానికి భూమిపూజ సుదర్శన్‌రెడ్డి తదితరులు

వాహ్.. తీజ్!


మొలకల బుట్టలు ఎత్తుకున్న ఎమ్మెల్యే నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డి

(ఐదో పేజీ తరువాయి)

గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యువతులు తమ ఆచారం ప్రకారం అతిథులకు మొలకలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో యువతీయువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు పూజలుచేసి తమ ఆచార వ్యవహారాల ప్రకారం పెంచిన మొలకల బుట్టలను ముత్యాలమ్మ, తుల్జాభవానీ, మేరమ్మయాడి, సేవాలాల్ ఆలయాల్లో ఉంచి పూజలు చేశారు. అనంతరం పెళ్లికాని యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి బుట్టలనెత్తుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని పూజలు చేశారు. ర్యాలీలో బ్యాండ్ వాయిద్యాలు, డప్పు కొమ్ములు, డీజే ఏర్పాటు చేశారు. అనంతరం మొలకల బుట్టలను తండా సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యానాయక్, మాజీ సర్పంచ్‌లు శారదబిచ్యానాయక్, సేవ్యనాయక్, నిర్వాహకులు బిక్కు నాయక్, రమేశ్, దీప్లా, నేజ్యనాయక్, దశరథ్, పాండు, రవి, రాగ్య, శ్రీను, రేఖ్యా, రమణ, చంద్రు నాయక్, రవి, శ్రీకాంత్, రెడ్యా, జయ, మంజుల, షాలిబాయి, జమ్లి, ధోళి, శాంతి, కేస్లి రాజీ, నాయకులు నరేశ్‌నాయక్, హరిచంద్‌నాయక్, జహంగీర్ అలీ, డోకూరు ప్రభాకర్‌రెడ్డి, జగన్, చేగూరి వెంకటేశ్, షాబుద్దీన్, లక్పతినాయక్, దోనాదుల మహేశ్, ఇమ్రాన్ బాబ, జహంగీర్ అలీ, బిక్యానాయక్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు.. కనుమరుగు!

(ఐదో పేజీ తరువాయి)

ఏలిక పాములు, నులి, కొంకి పురుగులుగా ఉంటాయి. ఆరుబయట ఒట్టికాళ్లతో ఆడుకోవడం, చేతులు శుభ్రం చేసుకోకనే ఆహారం భుజించడం, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన, అపరిశుభ్ర పరిసరాలతో నులిపురుగులు వ్యాపిస్తాయి.

ఇలా నివారించవచ్చు..

కొన్ని జాగ్రత్తలతో నులిపురుగులను నివారించొచ్చు. కాళ్లకు షూ ధరించాలి. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో కడుక్కోవాలి. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయొద్దు. పండ్లు, కూరగాయలను శుభ్రం చేసితినాలి. స్వచ్ఛమైన నీటిని తాగాలి. వీధుల్లో విక్రయించే ఆహారాన్ని తినకూడదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

పిల్లలపై ప్రభావం..

నులి పురుగులతో పిల్లల్లో రక్తహీనత, పోషక లోపం, రోగ నిరోధక శక్తి, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, తీవ్ర కడుపునొప్పి, విరేచనాలు వంటి లక్షణాలు ఉంటాయి. శారీరక, మానసిక పెరుగుదల తగ్గిపోతుంది. విద్యార్థుల్లో ఏకాగ్రత లోపిస్తుంది. అల్బెండజోల్ మాత్ర వేసుకోవడం ద్వారా రక్తహీనతను నియంత్రించడమే గాక వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

మాత్రలు ఎప్పుడు వేయాలంటే ...

నులి పురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేస్తారు. పిల్లలు మధ్యాహ్నం భోజన తిన్న తర్వాతనే వీటిని వేయాలి. ఎట్టి పరిస్థితుల్లో ఖాళీ కడుపుతో మాత్రలు వేయొద్దు. మాత్రలు వేసుకున్న తర్వాత స్వచ్ఛమైన నీటిని సమృద్ధిగా అందించాలి. ఈ మాత్రలు వేసుకుంటే ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవు. నులి పురుగులు ఎక్కువ ఉన్న పిల్లలు ఈ మాత్రలు వేసుకున్నప్పుడు కాస్త కడుపులో నొప్పి, వాంతి వచ్చినట్లు, కళ్లు తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే దీని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

మాత్రలు ఇలా ఇవ్వాలి..

అల్బెండజోల్ మాత్రలు 1-2ఏళ్లలోపు చిన్నారులకు సగం మాత్రను పొడిచేసి నీటిలో కలిపి తాగించాలి. జబ్బుతో ఉన్న, ఇతర మందులు తీసుకుంటున్న వారికి ఇవ్వరాదు. 3-19ఏళ్లలోపు వారు మాత్రను చప్పరించి, నమిలి మింగాలి. ఈ కార్యక్రమానికి సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులతో సమావేశాన్ని నిర్వహించి సూచనలు చేశారు. నులిపురుగులతో వచ్చే ఇబ్బందులు,నివారణ చర్యలతో కూడిన కరపత్రాలు విడుదల చేశారు.

ఏ నిమిషానికి ఏమి జరుగునో?

(ఐదో పేజీ తరువాయి)

నిమిత్తం వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏ నిమిషానికి ఏమి జరుగునో అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అప్రమత్తం కాకుంటే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.

ఇదీ చరిత్ర..

షాద్‌నగర్‌లోని పాత జాతీయ రహదారి మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డులో 1978లో అప్పటి ముఖ్యమంత్రి రెవెన్యూ కార్యాలయాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ఎలాంటి మరమ్మతులు లేకుండా కార్యాలయం కొనసాగుతోంది. ఫరూఖ్‌నగర్ మండల పరిధి షాద్‌నగర్ మున్సిపాలిటీతో కలిపి 47 గ్రామాలున్నాయి. కార్యాలయం ఎప్పుడు చూసినా రద్దీగా ఉంటుంది. కార్యాలయ పైపెచ్చులు ఊడుతూ ఎప్పుడు ఎవరిపై పడుతుందో తెలియడం లేదు.


కార్యాలయ గదిలో పెచ్చులూడిన స్లాబ్

మరికొన్ని భవనాలదీ ఇదే పరిస్థితి..

చౌదరిగూడ తహసీల్దార్ కార్యాలయం కూడా శిథిలావస్థకు చేరిన గదుల్లోనే కొనసాగుతోంది. కార్యాలయంలో తహసీల్దార్ కూర్చునేందుకు కూడా స్థలం లేదు. తహసీల్దార్ గదిలో రిజిస్ట్రేషన్ల సమయంలో ఇద్దరికి మించి నిలబడే పరిస్థితి లేదు. ఫరూఖ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల సైతం శిథిలావస్థకు చేరింది. భవనం కూలుతుందేమోనని విద్యార్థులు, టీచర్లు భయపడుతున్నారు. కార్యాలయ భవనాలను సంరక్షణలో అధికారులు నిర్లక్ష్యంగా చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

హాస్టల్ విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ

చేవెళ్ల, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ప్రజాసేవకే తన జీవితం అంకితం అని చేవెళ్ల ప్యాక్స్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. ఆయన తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదివారం చేవెళ్లలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయల కోసం 1990 బ్యాచ్ పూర్వవిద్యార్థులు బండారు చెన్నారెడ్డి, తిరుపతిరెడ్డి, అమరేందర్, ఎం.లక్ష్మారెడ్డి, దయనంద్, గ్రూప్ సభ్యులు మొత్తం రూ.5లక్షలు అందించారు. అలాగే చైర్మన్ వెంకట్‌రెడ్డి సొంతంగా లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. మైనార్టీ నాయకులు లియాఖత్, ఖదీర్ పాషా, ఫరూక్ హాస్టల్ విద్యార్థులకు కథల పుస్తకాలను అందించారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు సేవచేసేందుకు ముందుకువచ్చామన్నారు. ప్రభుత్వ హాస్టళ్ల విద్యార్థులకు ప్రతీ ఒక్కరూ చేయూతనివ్వాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నాయకుల మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, కాంగ్రెస్ మండల లేడీవింగ్ అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, ముడిమ్యాల్ ప్యాక్స్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దేవర వెంకట్‌రెడ్డి తదితరులు

క్రైం కార్నర్

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ


దొంగలు చిందరవందర చేసిన దుస్తులు

షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌లోని రతన్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడకు చెందిన అంకం వనజ తమ ఇద్దరు పిల్లలతో కలిసి రతన్ కాలనీలో ఉంటున్నారు. ఐదు రోజుల కింద ఘట్‌కేసర్‌లోని కూతురు వద్దకు వెళ్లారు. ఆదివారం తిరిగొచ్చిన ఆమె దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలు తాళం విరుగ్గొట్టి బీరువాలోని నగదు, ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ ఎత్తుకపోయారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అక్కడికి వెళ్లి క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పొలం వద్ద మేకలు, డీజిల్ అపహరణ

కేశంపేట, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధి నిర్దవెల్లిలో శనివారం రాత్రి చోరీ జరిగింది. రైతు బండ సత్తయ్య పొలం వద్ద దొంగలు రెండు మేకలు, స్టార్టర్ ప్యానెల్ బాక్స్ ట్రాక్టర్‌లోంచి 30లీటర్ల డీజిల్‌ను ఎత్తుకెళ్లారు. ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశానని రైతు తెలిపాడు.

ఘనంగా కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న కిషన్‌రెడ్డి, వేడకలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు,ఆగస్టు10(ఆంధ్రజ్యోతి):ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు భట్టు కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో నిర్వహించిన వేడుకల్లో ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో కలిసి కిషన్‌రెడ్డి కేక్‌కట్ చేసి ప్రజలకు పంచారు. సేవా కార్యక్రమాలు నిర్వహించి, పలుచోట్ల మొక్కలు నాటారు. కిషన్‌రెడ్డి, ఎంపీ రవి, ఎమ్మెల్యే కసిరెడ్డిలు ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూదిని కొండల్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఓంప్రకాశ్‌రెడ్డి, జగన్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తాళ్ల రవీందర్ పాల్గొన్నారు.

13లోపు రైతు బీమాకు నమోదు చేసుకోవాలి

కేశంపేట/చేవెళ్ల/ఆమనగల్లు/కొందుర్గు/చౌదరిగూడ/ఇబ్రహీంపట్నం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి):జూన్ 5 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు ఆగస్టు 13కల్లా రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని కేశంపేట ఏవో శిరీష ఆదివారం తెలిపారు. రైతు పట్టా పాసుబుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18నిండి 59లోపు వయసున్న వారు మాత్రమే రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను ఆయా గ్రామాల ఏఈవోలకు అందజేయాలని సూచించారు. చేవెళ్ల మండల వ్యవసాయ ఏవో శంకర్ లాల్ మాట్లాడుతూ.. కొత్తగా పట్టా పాస్‌బుక్ వచ్చిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను మండల వ్యవసాయ కార్యాలయంలో 13వ తేదీలోపు అందజేయాలన్నారు. కొత్తగా పాసుపుస్తకాలొచ్చిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకొని ఆమనగల్లు ఏవో శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. క్లస్టర్ రైతు వేదికల్లో ఏఈవోలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతులు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని కొందుర్గు, చౌదరిగూడ ఏఓలు రాజేందర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 13లోపు రైతులు దరఖాస్తు చేసుకొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా భూములు కొన్న పట్టాదారులు రైతు బీమాకు నమోదు చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఏవో కోరారు. గతంలో రైతు బీమా చేయించుకున్న రైతులు తిరిగి నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదేఇ, బీమాలో నామినీ, ఇతర వివరాల్లో మార్పులు చేసుకోవాలనుకుంటే చేసుకోవచ్చని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు. ఆగస్టు10(ఆంధ్రజ్యోతి):సీఎంఆర్ఎఫ్ స్కీం పేదలకు వరం వంటిదని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ప్రశాంత్‌కుమార్, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్లాస్‌మేట్ కుటుంబానికి స్నేహితుల అండ


సద్గుణచారి కుటుంబానికి ఎఫ్‌డీ బాండ్‌ను అందజేస్తున్న స్నేహితులు

యాచారం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): తమ పదో తరగతి సహచరుడి మరణంతో పూర్వ విద్యార్థుల ఆదివారం మృతుడి కుటంబానికి ఆర్థిక సాయమందించారు. చౌదర్‌పల్లిలో 2008-09 టెన్త్ బ్యాచ్ విద్యార్థి సద్గుణచారి అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. అతడి టెన్త్‌క్లాస్ స్నేహితులు చారి కుమార్తె శ్రేయాన్సి పేరిట హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో రూ.50వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను కుటుంబీకులకు అందజేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

తలకొండపల్లి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): వెంకటాపూర్‌నకు చెందిన నారాయణ శనివారం మృతిచెందాడు. మృతదేహాన్ని ఆదివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పయ్యావుల రమేశ్‌యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డోకూరు ప్రభాకర్‌రెడ్డి రూ.3వేలు, శ్రీనివాస్‌రెడ్డి రూ.4వేలు సమకూర్చగా రమేశ్ బాధిత కుటుంబాలకు అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు అంజిరెడ్డి, సొప్పరి శ్రీను, అంజయ్య, ఆంజనేయులు, జంగయ్య, యాదయ్య, సంతోష్, చిన్న జంగయ్య, మల్లేశ్, మహేశ్, చెన్నయ్య, యాదయ్య ఉన్నారు. అలాగే గట్టిప్పలపల్లికి చెందిన అంజయ్య మృతిచెందాడు. అతడి కుటుంబాన్ని ప్రభాకర్‌రెడ్డి పరామర్శించి రూ.3వేల సాయం అందజేశారు. ఆయనతో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, రేణురెడ్డి, జనార్ధన్, అంజయ్య, రాజశేఖర్, జహంగిర్, శ్రీను, నాగరాజు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

కడ్తాల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): రావిచెడ్‌కు చెందిన కృష్ణయ్యగౌడ్ ఇటీవల మృతిచెందాడు. అతడి కుటుంబాన్ని ఆదివారం మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేల సాయం అందించారు.